# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 07-11-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **వందేమాతరం గీతం ఒక శక్తి, ఒక సంకల్పమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.**
2. **"వందేమాతరం" గీతం రచించి 150 సంవత్సరాలు పూరైన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించారు.**
3. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఈ రోజు సమావేశమైంది.**
4. **గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రహదారులు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**
5. **రైతుల హక్కుల కోసం పోరాడిన రైతాంగ నాయకులు ఆచార్య ఎన్.జి. రంగా 125 వ జయంతి ఈ రోజు.**

==========================

వందేమాతరం గీతం ఒక శక్తి, ఒక సంకల్పమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. జాతీయ గేయం "వందేమాతరం" 150 సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏడాది పొడవునా జరిగే కార్యక్రమాన్ని ప్రధానమంత్రి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మారక స్టాంపు, నాణేన్ని విడుదల చేశారు. అలాగే పౌరులు జాతీయ గేయని ఆలపించే వీడియోలను అప్‌లోడ్ చేసి సర్టిఫికెట్ పొందగలిగేలా రూపొందించిన పోర్టల్ ను కూడా ఆయన ప్రారంభించారు.

అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, బంకిం చంద్ర చటోపాధ్యాయ వందేమాతరం ద్వారా స్వతంత్ర, సంపన్న భారతదేశం కోసం స్పష్టమైన పిలుపునిచ్చారని అన్నారు. వందేమాతరం చరిత్రను తెలియజేయడంతో పాటు, వర్తమానాన్ని ఆత్మవిశ్వాసంతో నింపుతుందని ప్రధానమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 33 సెకన్లు

--------------------------

"వందేమాతరం" గీతం రచించి 150 సంవత్సరాలు పూరైన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుపతి, గుంటూరు,

పార్వతీపురంమన్యం, అనంతపురం, ఎన్టీఆర్, కృష్ణా తూర్పు పశ్చిమ గొదావరి జిల్లాలలో నిర్వహించిన కార్యక్రమాలలో కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని వందేమాతర గీతాన్ని ఆలపించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 32 సెకన్లు

అదే విధంగా విజయవాడలోని పింగళి వెంకయ్య ఆకాశవాణి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆకాశవాణి కార్యాలయ అధిపతి ఎం పోమేవ్వరరావు తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని వందేమాతర గీతాన్ని ఆలపించారు.

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి – ఎస్ఐపిబి ఈ రోజు సమావేశమైంది. రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ప్రాజెక్టులకు సంబందించి పెట్టుబడులపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నారు. అనంతరం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ– సీఆర్డీయేపై సమీక్ష నిర్వహించారు. సాయంత్రం గుంటూరులోని లాం గ్రామంలో జరిగే ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

---------------------------

నూతన సాంకేతికతలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను అలవర్చుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ లో భాగంగా ఢిల్లీలో పర్యటిస్తున్న రాష్ట్ర విద్యార్థులతో మంత్రి నిన్న సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రహదారులు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై సంబంధిత శాఖల అధికారులతో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, గిరిజన గ్రామాల్లో చేపట్టిన “అడవి తల్లిబాట” పనులను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే “స్వమిత్ర పథకం” ద్వారా మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు.

---------------------------

ఐసీసీ వన్డే 2025 ప్రపంచ కప్ ను గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు, రాష్ట్రానికి చెందిన క్రికెటర్ శ్రీచరణి ఈ ఉదయం గన్నవరంకు చేరుకున్నారు. గన్నవరం విమానశ్రయంలో ఆమెకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అథారిటీ సభ్యులు, మంత్రులు వి.అనిత, ఎస్.సవిత, ఎం.రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ

పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. అనంతరం గన్నవరం నుండి ర్యాలీగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. భారత మహిళల జట్టు తొలి వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకోవడంలో వైయస్సార్ కడప జిల్లాకు చెందిన శ్రీ చరణి కీలక పాత్ర పోషించారు.

---------------------------

స్వాతంత్ర్య సమరయోధుల, రైతుల హక్కుల కోసం పోరాడిన రైతాంగ నాయకుడు ఆచార్య ఎన్.జి. రంగా 125 వ జయంతి. ఈ రోజు గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించారు. పార్లమెంట్‌లో రైతుల ప్రతినిధిగా అడుగుపెట్టి, సుదీర్ఘకాలం పాటు రైతుల సమస్యలను వినిపించారు. ఆయన అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్యను స్థాపించారు. రైతు విద్య, సంక్షేమం కోసం ఎన్.జి. రంగా చేసిన విశేషమైన సేవలకు గుర్తింపుగా, ఆయన పేరు మీద గుంటూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

---------------------------

రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు ఆచార్య ఎన్.జి రంగా అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. విజయవాడలోని గొల్లపూడిలో ఎన్.జి రంగా 125వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, రైతుల కోసం పలు రైతు ఉద్యమాలను చేసిన ఎన్.జి రంగా 1936లో భారతీయ కిసాన్ సభను స్థాపించారన్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధునిగా, జాతీయ వాదిగా, పార్లమెంటు సభ్యునిగా, రైతు నాయకునిగా విశేష సేవలు అందించారని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో ఉత్తర,వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణం కేంద్రం తెలిపింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని పలు జిల్లాలో రానున్న రెండు రోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి బి.శేఖర్ తెలియజేస్తూ.

వాయిస్ 12 సెకన్లు

=====================